


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 20 జనవరి 2026 14 పేజీలు


వేములవాడ పట్టణ, ఆలయ

## అభివృద్ధి పనులు వేగవంతం

- 4. 20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సీసీ కల్వర్టుల నిర్మాణంకు శంకుస్థాపన

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో 28 వార్డుల్లో 4 కోట్ల 20 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు, సీసీ కల్వర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.రాజన్న ఆలయంలో అభివృద్ధిలో భాగంగా రాఫ్టింగ్ పనులు జరుగుతున్నాయనీ, రాజన్న ఆలయం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం నూతన టెక్నాలజీ అనుసరిస్తూ ముందుకు పోతున్నామన్నారు. పనులు వేగంగా జరుగుతున్నాయనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ సన్నిధిలో రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ప్రజా ప్రభుత్వంలో వందల కోట్లతో రాజన్న ఆలయం మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామనీ,గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన (మిగతా 2లో)

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- సమ్మక్క-సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలి

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ధర్మారం మండలంలో పర్యటించి ఎంపిడిఓ కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దొంగతుర్తి గ్రామానికి 11 వేల భక్తులు, బోట్ల వనపర్తి గ్రామానికి 9 వేల మంది భక్తులు, నంది మేడారం కు 6 వేల మంది భక్తులు , ధర్మారం కు 5 వేల మంది భక్తులు, కటికనపల్లి కు 10 వేల మంది భక్తులు, కొత్తూరు కు 6 వేల మంది భక్తులు, ఎర్ర గుట్టపల్లి కు 8 వేల మంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతర కోసం వస్తారని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అంచనాలు తయారు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా (మిగతా 2లో)



### గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలి

- పంచాయతీ రాజ్ చట్టాలపై సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సూర్య జగిత్యాల ప్రతినిధి (వివరాలు లోపలి పేజీల్లో)

### అనుమతించిన లొకేషన్‌లోనే ఇసుక తవ్వకాలు

- విచారణ బృందం నివేదిక

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజీల్లో)

### మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-పీఎం సూర్య ఘర్ పథకం కింద సమగ్ర సోలరైజేషన్ పై సమీక్ష

- కోటి 22 లక్షలతో ప్రాజెక్ట్ అమలు

సూర్య రాజన్న సిరిసిల్ల. (వివరాలు లోపలి పేజీల్లో)

## సిరిసిల్లపై కేంద్రానిది 'రాజకీయ కక్షే'..

- నేతన్నల పొట్టకొట్టొద్దు - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- సిరిసిల్ల మెగా క్లస్టర్ జాప్యంపై కేంద్ర మంత్రికి కేటీఆర్ ఘాటు లేఖ



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నా, 12 ఏళ్లుగా క్లస్టర్ మంజూరు చేయకుండా కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు.ఈ మేరకు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు ఆయన సోమవారం ఒక ఘాటు లేఖ రాశారు.

**- అర్హత లేని వారికి వరాలు,మనకు మొండిచేయి**

సిరిసిల్లలో క్లస్టర్ ఏర్పాటు కోసం గత పదేళ్లుగా పోరాడుతున్నామని,అరుణ్ జైట్లీ నుంచి నేటి మంత్రి వరకు ఎంతో మందిని కలిసి విజ్ఞాపనలు ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. సిరిసిల్లలో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ ఉన్నాయని, సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం క్లస్టర్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధృవీకరించాయన్నారు. అయినా సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం ఉన్న ఇతర రాష్ట్రాలకు వరాలు ఇస్తూ, తెలంగాణపై మాత్రం కేంద్రం వివక్ష చూపుతోందని ధ్వజమెత్తారు. (మిగతా 2లో)


పట్టణ ప్రాంతాల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ


## త్వరితగతిన పూర్తి చేయాలి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని చేయాలని డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ,వడ్డీ లేని రుణాలపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) సీఎస్ కే.రామకృష్ణా రావు,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన (మిగతా 2లో)



# మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - పీఎం సూర్య ఘర్ పథకం కింద సమగ్ర సోలరైజేషన్ పై సమీక్ష - కోటి 22 లక్షలతో ప్రాజెక్ట్ అమలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మోడల్ సోలార్ విలేజ్ జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపికకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లాలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి



స్వయం సమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్)ను నియమించారని వివరించారు. ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాల యాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగపడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 122.38 లక్షలు కాగా, ఇందులో 100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా (CFA) భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ నుంచి కోరుతున్నారని, మిగితా 22.38 లక్షలను గ్రామ పంచాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు. సమావేశంలో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్ష్మీ కాంతరావు, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జున రావు, డీపీఓ కార్యాలయ ఏవో నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలి

**- పంచాయతీ రాజ్ చట్టాలపై సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు న్యాక్ సెంటర్ నూకపల్లి ,జగిత్యాల లో 5 రోజుల శిక్షణ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులుగా ఎన్నికైన ప్రతిఒక్కరూ దీనిని ఒక సువర్ణవకాశంగా భావించి సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచులు అర్దం చేసుకోవాలని అన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్రప్రభుత్వం అందించే నిధులు,పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచలంటే పాలనపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. శిక్షణ



కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో హాజరయ్యి శిక్షణ పొందిన నిపుణుల సమక్షంలో కూలంకషంగా శిక్షణ పొందాలన్నారు. పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే - ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు , నిధులు అందిస్తాయని సదరు నిధులు మన గ్రామంలో సరైన విధంగా ఉపయోగించి అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, సమావేశం మినిట్స్, ఖర్చు పద్దుల వివరాలను సక్రమంగా ఉండే విధంగా పరిశీలించాలన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌళిక సౌకర్యాలను అందించే విధంగా చర్యలు తీసుకొని గ్రామం లోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని మీ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా మీ మార్క్ పరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, జిల్లా డిప్యూటీ సిఈవో పి. నరేష్, శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, ఎంపిడివోలు, ఎంపివోలు, టివోటిలు, సంబంధిత అధికారులు, డిపివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతించిన లొకేషన్‌లోనే ఇసుక తవ్వకాలు

**- విచారణ బృందం నివేదిక**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు పరిధిలోని మానేరు వాగులో ఇసుక క్వారీకి అనుమతి పొంది ఇప్పలపల్లి గ్రామ పరిధిలో ఇసుక తోడుతున్నారన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని విచారణకు ఆదేశించారు. ఈ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం రేజింగ్ కాంట్రాక్టర్ చల్లూరు పరిధిలో అనుమతి తీసుకుని చల్లూరు పరిధిలోనే ఇసుక తవ్వకాలు జరిపారని, ఎక్కడా అక్రమ మైనింగ్ జరగలేదని విచారణ బృందం పేర్కొంది. డిజిపిఎస్ ద్వారా సర్వే చేయించగా అనుమతి ఉన్న లొకేషన్ లో మాత్రమే మైనింగ్ జరిగిన విషయం నిర్ధారణ అయిందని తెలిపింది. వ్యవసాయ బావులు, పైప్ లైన్, మోటార్లు తొలగించి దౌర్జన్యంగా ఇసుక తవ్వకాలు జరిపారన్న ఆరోపణలపై కూడా విచారణ బృందం క్షేత్రస్థాయిలో విచారించగా బావులకు ఎలాంటి అనుమతులూ లేవని, అవన్నీ నదిలోనే (రివర్ బెడ్)ఉన్నాయని, వాల్టా చట్టం ప్రకారం నదిలో బావుల తవ్వకాలకు అనుమతి లేదని విచారణ బృందం పేర్కొంది. అదేవిధంగా రేజింగ్ కాంట్రాక్టర్ ఇచ్చిన అనుమతి ప్రకారం మాత్రమే అనుమతించిన లొకేషన్లో అనుమతించిన లోతులోనే తవ్వకాలు జరపాలని, ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## పట్టణ ప్రాంతాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తుందని అన్నారు. పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారికి రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పట్టణాలలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణాలలో నిర్వహించే వడ్డే లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి




మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని దేవయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలలో వారు వేసిన అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైందనీ,కానీ ప్రస్తుతం మేము వేస్తున్న శిలాఫలకాలు టెండర్లు పూర్తి కావడం జరిగిందన్నారు. కొంతమంది వేములవాడ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారనీ, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 42 కుల సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. కనీసం గత ప్రభుత్వ హయాంలో గుడి చెరువులో మూలవాగులో మురికి నీరు కలుపకుండా చూడాలని అనే సోయి కూడా లేదనీ, అభివృద్ధికి అడ్డం పడటం మానుకోవాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ నుంచి 272 కోట్ల రూపాయలు కేటాయించి మేడారంలో శాశ్వత నిర్మాణాలు చేశారని మంత్రి తెలిపారు. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని కూడా ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. ధర్మారం మండలంలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగే గ్రామాలకు 4 పంచాయతీ కార్యదర్శులను ఇంచార్జి గా నియమించడం జరిగిందని అన్నారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అన్నారు. జాతర సందర్భంగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అక్కడ ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే సంబంధిత మండల పంచాయతీ అధికారి దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు. గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర వద్ద గద్దల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్.డి.ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. 2 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు మండలం లోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, జాతర నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అధికారులు అవసరం ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్ల కట్టుదిట్టంగా పూర్తి చేయాలని అన్నారు. జాతరకు తక్కువ సమయం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు మంత్రి ధర్మారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తహసిల్దార్ డి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేముల సుమలత , సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లపై కేంద్రానిది 'రాజకీయ కక్షే'..

(మొదటి పేజీ తరువాయి)

**- బీజేపీ ఎంపీలు, మంత్రుల వైఫల్యం**

రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచినా, కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కినా, వారు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సిరిసిల్ల నేతన్నల గోడును ఢిల్లీలో వినిపించడంలో వారు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే క్లస్టర్‌కు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ సహా అన్ని ఏర్పాట్లు చేశామని, కానీ కేంద్రం రాజకీయ కారణాలతోనే ప్రాజెక్టును పక్కనపెట్టిందని ఆరోపించారు.

**- ఈ బడ్జెట్‌లోనైనా ప్రకటించండి**

రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో నేతన్నలు మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయారని, ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాబోయే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల మెగా క్లస్టర్‌ను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## మేడారం జాతర 2026కు కరీంనగర్ నుంచీ 140 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**సూర్య కరీంనగర్**

తెలంగాణా కుంభమేళా అయిన మేడారం జాతర--2026 (28.01.2026 నుండి 31.01.2026 వరకు) సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కరీంనగర్ బస్టాండ్ నుండి 26.01.2026 నుండి 31.01.2026 వరకు మొత్తం 140 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు రాత్రింబవళ్ళు నడపబడుతున్నాయి. ఈ బస్సులు బస్టాండ్ నందు నిర్మించిన ప్రత్యేక క్యాంప్ నుండి ప్రయాణం సాగిస్తాయి. ప్రయాణ చార్జీలు పెద్దలకు రూ.390/-, పిల్లలకు రూ.220/- మాత్రమే. ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంగా వెళ్లడంతో పాటు ప్రయాణం సురక్షితంగా, సుఖవంతంగా ఉంటుంది. కావున భక్తులు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కరీంనగర్ 1,2 డిపో మేనేజర్లు కోరారు.

### కోటిమంది మహిళలను

# కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వడ్డీ లేని ఋణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుంది. ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆద్వర్యం లోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్ధేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికాబోతున్నదని తెలుపారు. మహిళలను ఆర్థికంగా స్వావలంబన చేయడం పేదరికాన్ని తగ్గించడం కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉంది. ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం. వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారు. ఈ రుణాలను కిరాణా దుకాణాలు, పాడి పరిశ్రమ,పశుపోషణ,వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు,హస్త కళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తారు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వం లక్ష్యంలో భాగంగా మన జగిత్యాల జిల్లాలో మహిళా సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఇదే స్ఫూర్తితో మహిళలు వివధ రంగాల్లో మరింతగా సక్సెస్ కావాలని కోరారు. అనంతరం జగిత్యాల పట్టణంలోని 938 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2,98,40,444 కోట్ల రూపాయల జంబో చెక్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏ.వో మెప్మా శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అద్యక్షురాలు, జిల్లా సమాఖ్య సభ్యులు, వివిధ పట్టణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు, మెప్మా సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# 204 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణం

### - 5 కోట్లతో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

### - 134 మందికి కోటి 34 లక్షల కల్యాణ లక్ష్మి అందజేత

**సూర్య జగిత్యాల**




తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమం పథకాలు అమలు అవుతున్నాయనీ, జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయనీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన 134 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 34 లక్షల రూపాయల విలువగల చెక్కులను డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమం పథకాలు అమలు అవుతున్నాయన్నారు. పట్టణంలో త్వరలో 50పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం కానుందనీ, అతి త్వరలో 204 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర సర్కార్ విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందనీ, 5 కోట్లతో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ మంజూరుతో వృత్తి విద్యా విద్యార్థులకు చాలా ఉపయోగ కరంగా మారిందని వెల్లడించారు. పట్టణంలో నీటి కొరత సమస్య పరిష్కారానికి నూతన ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ముఖ్యమంత్రి చొరవతో జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు మంజూరు కాగా మౌలిక సదుపాయాలు కల్పన కి కృషి చేస్తానన్నారు. వచ్చే నెల నుండి పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మోహన్,పట్టణ నాయకులు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,గట్టు సతీష్,దామోదర్ రావు,చెట్పల్లి సుధాకర్, క్యాదసు నాగయ్యా,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి

### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మధ్య విబేధాలు తరా స్థాయికి చేరాయి. ముందుగా ఏపార్టీకి చెందిన వాడివో చెప్పాలని జీవన్ రెడ్డి సోమవారం జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రశ్నించారు. ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నా అని అంటున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ వ్యవహారంలో నీకేం పని అంటూ ప్రశ్నించారు. పదేళ్లు కాంగ్రెస్ జెండా మోసిన వాళ్లకు టిక్కెట్ ఇవ్వొద్దా అంటూ జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యావర్ రోడ్డు విస్తరణలో జాప్యానికి కారణం ఎమ్మెల్యేనే అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్, కళ్లేపల్లి దుర్గయ్య, బింగి రవి, తోపారపు లావణ్య రజనీకాంత్, తోపారపు రాజేందర్, పులి రాము, పల్లికొండ రాజు, చిరంజీవి, షకీల్, బండారి విజయ్, బండపల్లి మధు, తిరుపతి,జుంబర్తి రవి, వజ్రమ్మ, గుమ్ముల రాజేష్, శివ, గంగాధర్, జనార్దన్, రాజేశం, శ్రీహరి, లావణ్య సింగరావు, జున్ను రాజేందర్, మున్నా, కమాలొద్దీన్, గుగ్గిళ్ళ హరీష్, గుంటీ జగదీశ్వర్, మోగిలి, బారీక్, బదుగు రాజేందర్, ధర రమేష్ బాబు,జిల్లా గంగాధర్,నక్క జీవన్, రియాజ్, హరి, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 40 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు బి.ఎస్.లత, బి.రాజ గౌడ్,జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల రైతు వేదికలో బీర్పూర్ మండలానికి చెందిన 30 మందికి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల 3 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణి చేశారు. మండలానికి చెందిన 5గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. వెంట మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఊరుకి మంచి పేరు తేవాలి

### - బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మారుతి

**సూర్య-కథలాపూర్**



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి అన్నారు. సోమవారం మండలంలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్, పెన్సిల్‌లను అందజేసిన అనంతరం మాట్లాడారు. మార్చి మాసంలో జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు మానసికంగా సిద్ధం కావాలని, పరీక్షలు మంచిగా రాసి అత్యదికంగా మార్కులు సాధించి అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు , ఊరుకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో,పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు లోకిని శ్రీనివాస్, బిజెపి పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి,ఉపాద్యాయులు వనతడపుల రవి,గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొడిపెల్లి రవిందర్, కాశోజి ప్రతాప్,మల్యాల శ్రీనివాస్,కొడిపెల్లి శేఖర్, గాంధారి శ్రీనివాస్,నీలి శ్రీధర్, ఆల్గొట్ ప్రమోద్, వీరేందర్, వెంకటేష్, శ్రీకర్, మారుతి, సాయి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఆర్టిసీ బస్ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఆర్టిసి బస్ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఎంవిఐలు ప్రమీల, వెంకన్న రియాజ్ అనిల్, ఆర్టిఏ సభ్యులు శ్రీనివాస్ పాల్గొని సురక్షిత డ్రైవింగ్ ప్రయాణికుల భద్రత గురించి సూచించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిపో మేన్జజర్ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

మంగళవారం 20 జనవరి 2026




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన చీకటి పోచాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. శ్రీలత, గత పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం చేశారని



విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ భారాస పార్టీ అధ్యక్షులు రమేష్ గ్రామంలో మంజూరు చేసిన 33 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించగా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణం చింతలవాడ కు చెందిన ఎం.డి.వాజిద్ అలీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంపుల గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం లో ఎస్సై రమేష్

**సూర్య ఓదెల**

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సోమవారం గుంపుల గ్రామములో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. మాట్లాడుతూ, గుంపుల గ్రామములో ని ఎస్సీ కాలనీ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, మూలమలుపు వద్ద ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలు కనబడ విధంగా చెట్ల కొమ్మలను కొట్టివేయడం చెట్లపొదలను తొలగించారు. అదే విధంగా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయటం , గూడెం కెనాల్ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ నువ్వు గుర్తించి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత పై దృష్టి సారించాలి

**-సర్పంచ్ రేండ్ల శారద**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా సోమవారం మెయిన్ రోడ్డులో కొన్ని మొక్కల ను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటా వీలైనన్ని మొక్కలు నాటి వాటికి కంచె మార్చడం జరిగిందని అన్నారు. గ్రామాన్ని కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, ఉపాధి హామీ ఫీల్డ్ ఇంచార్జ్ కొమురయ్య , వార్డు సభ్యులు, ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ మ్యాచ్ లో టెంపుల్ యూత్ ఘన విజయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామం లో సోమవారం నేతాజీ యూత్ ఆధ్వర్యం లో నక్క అమ్ములు స్మారకార్థం వన్ డే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.లీగ్ మ్యాచ్లు ఆడి హనుమాన్ నగర్ టెంపుల్ యూత్,నేతాజీ యూత్ జట్లు గెలిచి ఫైనల్ కు చేరుకున్నాయి.ఉత్కంఠంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటగా బ్యాటింగ్ చేసిన టెంపుల్ యూత్ 10 ఓవర్ల లో మూడు వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. గెలుపే లక్ష్యంగా బరిలో దిగిన నేతాజీ యూత్ 10 ఓవర్ల లో 9 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేయగా ఏడు రన్నుల తేడాతో టెంపుల్ యూత్ విజయం సాధించింది. ప్రతిభ కనబర్చిన నేరెళ్ల శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. గెలుపొందిన జట్టుకు నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ చేతుల మీదుగా మనీ ప్రైస్ ,బహుమతి అందజేశారు.

## సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

**ఎలిగేడు**



ఎలిగేడు - లాలపల్లి గ్రామాలలో జరగనున్న సమ్మక్క--సారలమ్మ జాతర నిర్వహణకు చేపడుతున్న ఏర్పాటు పనులను సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలిగేడు తహసీల్దార్ యాకన్న జాతర ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలి ంచి, అవసరమైన సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. జాతరను ఘనంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికా రులు, ప్రజాప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సెక్రటరీ అంజలి, జీపీఓ అనిల్, కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, లాలపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, సమ్మక్క-- సారల మ్మ జాతర కమిటీ అధ్యక్షులు సాగర్, ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి, వినోద్ కుమార్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో మహిళా సమైక్య భవనానికి స్థలాన్ని కేటాయించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు కేటాయించిన నిధులతో నిర్మించ తలపెట్టిన మహిళా సమైక్య భవనానికి స్థలాన్ని కేటాయించాల్సిందిగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు సోమవారం రామగిరి మండలం తహసీల్దార్ పి.సుమన్ ను కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ వార్డు సభ్యులు మాతంగి సంజీవరాణి కుమార్ అంకత్ కుమార్ నేదురు సురేష్ గుడెల్లి సురేష్ లు పాల్గొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీ సందర్శన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పీఎం శ్రీ ఎక్స్పోజర్ సందర్శనలో భాగంగా పిఎం శ్రీ జడ్పిహెచచవతీతీచస్ అప్పన్నపేట పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు రామోజీ ఫిలిం సిటీని సందర్శించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ లోని అనేక రకాల కళా నైపుణ్యాలను సినీ సందర్శనల తో పాటు సినిమా షూటింగ్ ఎలా ఉంటుందో పిల్లలకు చూపించారు. ఏఏ సెన్సార్ మరియు లెన్స్ సహాయంతో సినిమా చిత్రీకరణ జరుగుతుందో పిల్లలకు వివరించారు. ఈ విజ్ఞాన యాత్రలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వంగ అశోక్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, భాస్కర్, సురేందర్, మంజుల, శ్రీదేవి, వాసంతి ,జ్యోతి సిఆర్పి తిరుపతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహార చెల్లింపులు జిల్లా స్థాయిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి పరిహార ప్రతిపాదనలు కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు.ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్ షిప్ లకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునెలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అనంతరం పెండింగ్ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతుల గురించి కలెక్టర్ రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మళ్ళీ కమ్మేసిన మంచు పొగ

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినర్ కాలనీ, కమాన్ పూర్, రామగిరి మండలాలలో సోమవారం తెల్లవారుజామున మంచు పొగ కమ్మేసింది. తెల్లవారుజామున ప్రధాన రహదారులన్నీ పొగ మంచుతో కానరాకుండా పోయాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**- పీవీరావు, సూర్య,సెంటినరీ కాలనీ**

## షార్ట్ సర్క్యూట్ తో గృహం దగ్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వి. శంకరయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో ఖాళీ పోయింది. కొద్దిపాటి ఆస్తి నష్టం జరిగింది. ఇంట్లో ఉన్న దుస్తులు,చేద్దర్లు విలువైన వస్తువులు పూర్తిగా కాలడం జరిగింది.

# మహిళా సాధికారతే లక్ష్యం

## - ప్రజా సంక్షేమానికి పథకాల అమలు - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**




ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ పట్టణంలోని 392 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.1 కోటీ ల 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 ఎస్ హెచ్ జీలకు రూ. కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులు అందజేశారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో (2023- 2024 డిసెంబర్ నుంచి మార్చి) వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్ హెచ్ జీలు 291 లకు రూ.17 లక్షలు, రెండో విడతలో (2024 – 2025) 386 ఎస్ హెచ్ జీలకు రూ. 1 కోట్ల 28 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. మొత్తం మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు అవుతున్నాయని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వంద ల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతున్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. మహిళల ఆర్థిక ఉన్నతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వాములను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, స్కూల్ పిల్లల యూనిఫాంలు కుట్టించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆర్డీఓ రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సూర్య, కరీంనగర్**



విద్స్ స్వచ్ఛంద సంస్థ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మానకొండూర్ ఆధ్వర్యంలో నగునూరు గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలు, అన్క్లెమ్డ్ డిపాజిట్లు, సామాజిక భద్రత పథకాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, నకిలీ లింకులు, OTP మోసాలు, సోషల్ మీడియా నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్ లైన్ నంబర్, cybercrime.gov.in వెబ్సైట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ తొర్తి శ్రీనివాస్, కౌన్సిలర్లు సాగరిక, క్రాంతి కుమార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**సూర్య, వీణవంక**



సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రత పథకాలు అయిన పిఎంఎస్బివై, పిఎంజేజేబివై, రీకెవైసి, సైబర్ మోసాల పట్ల అవగాహన వీణవంక మండలం కొండపాకలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంను మా గ్రామంలో ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకి ఎంతో ఉపయోగకరంగా ఉందని, అలాగే ఆర్బిఐ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ వారి నూతన సంవత్సర క్యాలెండర్స్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ఆర్బిఐ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ మణికాంత్, పవన్, ప్రసన్న, ఎస్బిఐ సిఎస్పీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణ కార్యక్రమం

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కొడమగుళ్ళ నందకిషోరాచార్యులు ఆలయంలో స్వామివారికి బేరి పూజ, దేవత ప్రభోధకి, అగ్ని ప్రతిష్ఠ, హవనములను నిర్వహించారు.

**- నేడు పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం**

శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు నందకిషోరాచార్యులు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లను ఆలయ కమిటీ చేసినట్లు సత్తయ్య, సురేందర్ తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి మినరల్ వాటర్ ప్లాంట్ విరాళం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 14వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన దాతలు గొప్ప మనసు చాటుకున్నారు. దివంగత శ్రీరామోజు రామక్క – వెంకటయ్య దంపతుల జ్ఞాపకార్థం, వారి కుమారుడు, మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి – సత్యవతి దంపతులు ఆలయానికి ఒక మినరల్ వాటర్ ప్లాంట్ను విరాళంగా అందజేశారు. వివరాల్లోకి వెళ్తే... సుమారు రూ.1,21,116 విలువ గల ఈ మినరల్ వాటర్ ప్లాంట్ను సర్పంచ్ చంద్రమౌళి తన కుమారులు సాయి సూర్య, విరాట్ లతో కలిసి ఆలయ ప్రాంగణంలో ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ పట్ల గ్రామస్తులు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ దాచేపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు శ్రీరామోజు చంద్రమౌళి కుటుంబ సభ్యులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వెల్నెస్ సెంటర్ సమస్యలపై సూపరిండెంటెంట్‌కు పెన్షనర్ల సంఘం వినతి

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ వెల్నెస్ సెంటర్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని మందులు అందుబాటులో లేకపోవడంపై స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి కరీంనగర్ సూపరిండెంట్ వీరారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ సుమారు 45 నిమిషాల పాటు సమస్యలను విని, వెల్నెస్ సెంటర్కు తీసుకెళ్లి అక్కడి డాక్టర్లతో చర్చించి అందుబాటులో ఉన్నవి, లేనివి వివరించారు. లేని మందుల కోసం ఇండెంట్ పెట్టి తెప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి వారం డాక్టర్లు వచ్చే రోజుల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించడంతో పాటు ఫిబ్రవరి మొదటి వారం నుంచి పూర్తివివరాలతో పట్టికను వెల్నెస్ సెంటర్లో ఉంచుతామని తెలిపారు. బ్లడ్ టెస్టింగ్ ల్యాబ్లో యంత్రాలు చెడిపోతున్న సమస్యపై కూడా త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీలకు పెన్షనర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే మందులు లేనప్పుడు సిబ్బంది, డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని, సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటం ద్వారా సాధించుకుందామని పెన్షనర్స్ అసోసియేషన్ పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుచ్చిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కోల రాజమల్లు, రాష్ట్ర కార్యదర్శి చక్రపాణి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు దామోదర్, హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవిశంకర్ రావు, మధుసూదన్ రావు, రమేష్ రావు పాల్గొన్నారు.

## దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ ఎంపికలు

**సూర్య, కరీంనగర్**




శాతవాహన విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ క్రీడకు ఎంపికలు చేయగా పోటీలు జనవరి 26 నుండి ఫిబ్రవరి 4 వరకు జె ఎస్ ఎస్ అకాడమీ మైసూరులో జరగనున్నాయి. ఈ పోటీలకు ఎంపికైన జట్లకు బహుమతి ప్రధానానికి విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో క్రీడాకారులు తమ శారీరకధృడత్వంతో శ్రమించి సత్తా చాటాలని, విశ్వవిద్యాలయానికి బహుమతులు తీసుకురావాలని, క్రీడాకారులు తమ నైపుణ్యాలను పెంచుకోని, అత్యున్నత ప్రతిభ చాటి తద్వారా మంచి ఉద్యోగాలను కూడా స్పోర్ట్స్ కోటాలో పొందవచ్చు అని, విశ్వవిద్యాలయానికి పేరు కూడా తీసుకురావచ్చని తెలియజేస్తూ క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలో ప్రథమ బహుమతి వివేకానంద డిగ్రీ కళాశాల, కరీంనగర్, ద్వితీయ బహుమతి రామకృష్ణ డిగ్రీ కాలేజ్ జగిత్యాల కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.కృష్ణకుమార్, పిడి విజయ్ కుమార్, శ్రీధర్ రావు, దినేష్, శ్రీనాథ్, సురేష్, ఆఫ్రిది, కుతాడి శ్రీను, వివిధ కళాశాలల క్రికెట్ టీంలు పాల్గొన్నాయి.

## ఘనంగా వాణినికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, కరీంనగర్**

వాణినికేతన్ బాలవిహార్ ఉన్నత పాఠశాల కరీంనగర్ (1995–96 పదవ తరగతి) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం రోజున ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమాలు, సాంస్కృతిక, ఆటపాటలతో, ఉపాధ్యాయుల మధుర ఉపన్యాసాలతో సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.



# రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్**

తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర డిగ్రీ, పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. రాజరాజేశ్వర డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన



వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

# వెదిరలో జాతీయ సేవా పథకం శీతకాలపు "శిబిరం"

## - గ్రామాల్లో "విద్యార్థులు సేవలు" చేయడం అభినందనీయం

## - సర్పంచ్ శనిగరపు అంజనీ కుమార్

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామంలో సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి మహిళా డిగ్రీ పిజి కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం వారం రోజుల శీతకాల శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్ ఉప సర్పంచ్ దుగ్యాల రాజిరెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ అంజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా రంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు. ఈ వారం రోజుల శిబిరానికి అన్ని విధాలుగా సహకరించి వాలం టీర్లు మేము కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తా మని ఆకాంక్షించారు. వాగేశ్వరి కళాశాల యాజమాన్యం శీతాకాలపు జాతీయ సేవా పథకం క్యాంపును మా గ్రామాన్ని ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ దుద్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం వాలంటీర్లు సేవ చేయడం అభినందనీయమని



కొనియాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెదిర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజమౌళి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సరళదేవి అంగన్వాడీ టీచర్ వంచ భాగ్యరాణి శ్వేత సునీత గౌతమి వాగేశ్వరి మహిళా డిగ్రీ & పిజి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.రమణ చారి జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ ఎన్.స్వప్న సీనియర్ అధ్యాపకురాలు ఎ.అంజలి ఎస్. సంగీత పెద్దపల్లి సాయి కుమార్ జాతీయ సేవా పథకం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్

## - బస్సుల కోసం ప్రయాణికుల కష్టాలు



**సూర్య, హుజురాబాద్**

సంక్రాంతి పండుగ సెలవులు పూర్తి కావడం గమ్యస్థానాలకు వెళ్లే ప్రయాణికులు, వేములవాడ గుడికి వెళ్లే ప్రయాణికులతో సోమవారం హుజూరాబాద్ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. సంక్రాంతి పండుగ అసలు పూర్తి కావడం సోమవారం నుంచి విద్యాసంస్థలకు వెళ్లేవారు, పండుగకు పుట్టింటికి వచ్చి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లే వారితో బస్టాండ్ నిండిపోయింది. బస్టాండ్ లోని అన్ని ప్లాట్ ఫాముల వద్ద ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూస్తున్నారు. ఇంతేకాక త్వరలోనే సమ్మక్క జాతర ప్రారంభం కానుండడంతో జాతరకు వెళ్లాలంటే తప్పనిసరిగా వేములవాడ గుడికి వెళ్లి దర్శనం చేసుకోవాలని సాంప్రదాయం ఉండడంతో సోమవారం గుడికి వెళ్లే భక్తులు విపరీతంగా రావడానికి బస్‌స్టాండ్ ప్రయాణికులతో నిండిపోయింది. ఎన్ని బస్సులు వచ్చిన మరో రెండు బస్సుల సరిపడా ప్రయాణికులు ఉంటున్నారు. బస్సులో సీటు కాదు కదా నిల్చోడానికి కాస్త స్థలం ఉన్న సరిపోతుందనే రీతిలో ప్రయాణికులు బస్సులు ఎక్కుతున్నారు. విపరీతమైన ప్రయాణికుల రద్దీ ఉండడంతో హుజురాబాద్ ఆర్టీసీ డిపో అధికారులు ప్రయాణికులకు సౌకర్యం ఉండే విధంగా ప్రయాణికుల డిమాండ్ కనుగుణంగా బస్సులను సమకూర్చి పంపిస్తున్నారు. అయినప్పటికీ ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# బీఆర్ఎస్‌కు భారీ షాక్

## - కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ కార్పొరేటర్లు గూడూరి శారద-మురళి (56వ డివిజన్), పెద్దపల్లి రజనీ-రవీందర్ (45వ డివిజన్) లు సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకుని కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్‌లో చేరికలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీలోకి జోరుగా చేరికలు

## - కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వైద్యుడు సురంజన్

**సూర్య జమ్మికుంట**

మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని, హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట వైద్యుడు సురంజన్ సీనియర్ ఏజెంట్ ఒగ్గు రమేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట, మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు (జనవరి 1 నుండి 31, 2026) లో భాగంగా కరీంనగర్-1 డిపోలో జిల్లా రవాణా శాఖ అధికారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రవాణా అధికారి శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ రోడ్డు నియమాలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని, ట్రాఫిక్ సంకేతాలను గమనిస్తూ సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. "ముందుగా బయలుదేరు-క్షేమంగా గమ్యం చేరు" అనే నినాదాన్ని సిబ్బందికి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పడాల రాహుల్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం, ఏఎంవీఐ ఎన్. సంపత్, డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి (కరీంనగర్-1), ఎం. శ్రీనివాస్ (కరీంనగర్-2)తో పాటు డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మహిళలకు కుట్టు శిక్షణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లోని పేద మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర IMA మహిళా విభాగం కన్వీనర్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఝాన్సీ న్యాక్ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు శిక్షణను అందజేస్తున్నారు. శిక్షణను పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఝాన్సీ తెలిపారు. డాక్టర్ ఝాన్సీ శిక్షణ పొందుతున్న మహిళలతో మహిళలతో మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యం పెంపొందించుకుంటే మార్కెట్లో మంచి వ్యాపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ శిక్షణ అధికారులు ఇతర వైద్యులు శిక్షణ తీసుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

# రైతు భరోసా కొరకు ఎదురుచూపు

**సూర్య, ఇల్లందకుంట**

వేసంగి పంటలు వేసి దాదాపుగా నెల దగ్గరికి వస్తున్న ఇంతవరకు రైతు భరోసా అందలేదని రైతులు వాపోతున్నారు. డిసెంబర్ లో అందాల్సిన రైతు భరోసా పెట్టుబడి సాయం ఇంతవరకు అందక పోవడంతో రైతులు పెట్టుబడి కొరకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో డిసెంబర్ నెలలోనే రైతు భరోసా నిధులు అందేవని, ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా ఇప్పటివరకు అందకపోవడం వలన రైతులు అప్పులపాలవుతున్నారని, ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల బాధలను అర్థం చేసుకొని రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు ప్రముఖులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జమ్మికుంటకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్, ప్రముఖుడు ఒగ్గ రమేష్ లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వశీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ నాయకులు ఉన్నారు.

# మాజీ కార్పొరేటర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా

**సూర్య కరీంనగర్**



నగునూరు గ్రామానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ కార్పొరేటర్ పై అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నిధులను రికవరీ చేసి గ్రామ అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు సాయిల్ల రాజు ఆధ్వర్యంలో నగునూరు గ్రామ సభ వద్ద పలువురు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిరసన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ కొమరయ్య, మండల్ సెక్రెటరీ తాండ లక్ష్మణ్, గజ్జల మహేష్, ఎండి షఫీ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

**- 'ప్రజావాణి' కి 250 దరఖాస్తులు**

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.



# "నిజాన్ని నిర్భయం"గా వెలువరించేది "సూర్య"

**- "సూర్య" క్యాలెండర్ ఆవిష్కరించిన ఏపీఓ రాధ, సూపరిండెంట్ భూక్య రాజేష్**

సూర్య రామడుగు



నిజాన్ని నిర్భయంగా వెలువరించేది సూర్య దినపత్రిక అని రామడుగు మండల ఏపీఓ రాధ, మండల పరిషత్ సూపరిండెంట్ భూక్య రాజేష్‌లు అన్నారు. సోమవారం రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్‌ను మండల ఏపీఓ రాధ, మండల పరిషత్ సూపరిండెంట్ భూక్య రాజేష్‌లు సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏపీఓ రాధ మాట్లాడుతూ ప్రస్తుతం నేటి సమాజంలో సూర్య దినపత్రిక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలో ముందంజలో ఉండడం గమనార్హం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ సంకిటి తిరుపతిరెడ్డి, పాత్రికేయులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.10 ధరలో...

# 5 నిమిషాల హెయిర్ కలర్ స్ట్రీక్స్ కొత్త వ్యూహం

సూర్య కరీంనగర్




హెయిర్ కలర్ విభాగంలో తన మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో స్ట్రీక్స్ షాంపూ హెయిర్ కలర్‌ను హైజీనిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆవిష్కరిం చింది. ఈ ఉత్పత్తికి బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ స్టార్ జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేసింది."మైనే ఫాస్ట్, స్ట్రీక్స్ సూపర్ ఫాస్ట్" పేరుతో ప్రారంభమైన ప్రచారం ద్వారా వేగవం తమైన, అధిక పనితీరు కలిగిన గ్రూమింగ్‌ను వినియోగదారులకు చేరువ చేయాలని సంస్థ భావిస్తోంది. ప్రయాణాల్లో, పనిబారంతో ఉన్న వినియోగ దారులే ప్రధాన లక్ష్యంగా ఈ ఉత్పత్తిని రూపొందించారు.రూ.10 ధరలో లభించే ఈ షాంపూ హెయిర్ కలర్, దక్షిణ భారతదేశంలో పెద్ద ఎత్తున వినియోగదారులను ఆకర్షించనుంది. అమ్మోనియా, సల్ఫేట్లు లేకుండా ఉండటంతో పాటు, సహజ పదార్థాలతో తయారవడం దీని ప్రత్యేకతగా కంపెనీ తెలిపింది.స్ట్రీక్స్ ఈ వినూత్న ఫార్మాట్ ద్వారా హెయిర్ కలర్ విభాగంలో కొత్త వినియోగదారులను చేరువ చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తక్కువ ధర, తక్కువ సమయం, అధిక ఫలితాలు అనే వ్యూ హంతో మార్కెట్ విస్తరణకు ఇది దోహదపడనుంది.బుమ్రా భాగస్వామ్యం బ్రాండ్‌కు విశ్వసనీయత, మాస్ అప్పీల్ తీసుకువస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

సూర్య - పెద్దపల్లి రూరల్



నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దకల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్‌లు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్‌లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్‌లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్‌లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని,సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధిం చిన వ్యవహారాలు, బిల్లుల నమోదు, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడంపై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య,జడ్పీ సీఈవో నరేందర్, డిఎల్‌పివో దేవకీ దేవి, ఎంపిడిఓలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనం నడిపితే చట్ట పరిధిలో కఠిన చర్యలు

**- ప్రాణ నష్టం జరిగితే హత్యకు సమానమైన నేరం కింద కేసు నమోదు - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

సూర్య-గోదావరిఖని:



మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగే ప్రమాదంలో సదరు వ్యక్తినే కాదు, అతని కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడవేస్తుందని, మద్యం సేవించే వాహనాలు నడిపిన వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో భాగంగా బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు కమిషనరేట్ వ్యాప్తంగా జరిగాయి. ఇందులో భాగంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్‌ను సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను సందర్శించి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తితో పాటు అతని కుటుంబంపై ఎలా ప్రభావితమవుతుందో ప్రజలకు, వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై కూడా తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష, సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి రాంగ్ రూట్‌లో వాహనం నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని సీపీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే, శిక్ష పడిన పక్షంలో సస్పెన్షన్ చర్యలు తప్పవని చెప్పారు. సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ డిసిప్లిన్ పాటించడం ఎంత ముఖ్యమో కూడా వాహనదారులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్సై హరీశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో అత్యవసర, నాణ్యమైన వైద్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ -నేడు ప్రారంభం కానున్న క్రిటికల్ కేర్ యూనిట్**

**-మంత్రి చేతుల మీదుగా 450 పడకల ఆసుపత్రికి భూమి పూజ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు తో రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారికి అత్యవసర, నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. మంగళ వారం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మంత్రి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ235 కోట్లతో 450 పడకల ఆసుపత్రికి నేడు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భూమి పూజ చేయనున్నారని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు 23.5 కోట్లతో నిర్మించినక్రిటికల్ కేర్ యూనిట్, 3 కోట్లతో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ నీటి నుండి జిల్లా ప్రజలకు సేవలు అందిస్తాయని తెలిపారు.


జిల్లా కేంద్రంలో మాతా శిశు,మెడికల్ కాలేజీ దగ్గర 235 కోట్లతో నిర్మించనున్న నూతన ఆసుపత్రి భూమిపూజ సందర్భంగా మంత్రి



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను మీడియా ద్వారా కోరారు. .క్రిటికల్ కేర్, నూతన ఆసుపత్రితో 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.క్రిటికల్ కేర్ ప్రారంభం తో డయాలసిస్,అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు,3 ఆపరేషన్ థియేటర్ లు అందుబాటు లోకి వస్తాయనీ ఎమ్మెల్యే తెలిపారు. నిరంతరం జగిత్యాలఅభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. చల్గల్ వాలంటరీ క్షేత్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్, మినీ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, ఏర్పాటు కానున్నాయనీ తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి కి, మంత్రులకు జగిత్యాల ప్రజలకు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే. సీనియర్ నాయకులు తమ స్థాయి దిగజారి మాట్లాడడం మానుకోవాలనీ పరోక్షంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్,సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఈ ఈ విశ్వ ప్రసాద్, డి ఈ రాజారెడ్డి, ఆర్ ఎం ఓ లు డా.శ్రీపత్ ,డా.నరేష్, డా.గీతిక, డా.స్వరూప, నాయకులు సందీప్ రావు మాజీ పాక్స్ ఛైర్మెన్ నోముల శేఖర్ రెడ్డి, మతులపురం శేఖర్,నాగుల శ్రీనివాస్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన ఎదులాపురం దామోదర్ (62)ఏళ్ల వృద్ధ తండ్రిని కొడుకు సంతోష్ ఇంట్లోంచి నెల రోజుల కింద గెంటి వేయగా అప్పటినుండి బయటనే ఉంటూ, పడుకుంటూ ఎవరైనా అన్నం పెడితే తింటూ, లేని నాడు పస్తులుంటూ దయనీయంగా జీవిస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రనికి వచ్చి సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. సోమవారం ఆ వృద్ధ తండ్రి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విలేకరులకు తన గోడు వినిపించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆ కొడుకు కు ఫోన్ చేసినా స్పందించక పోవడం తో హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారని, అనంతరం ఎస్పీ దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయగా మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఎస్పీ ఫోన్ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని ఆ వృద్ధ తండ్రి తెలిపాడు.ఆ తండ్రి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ప్రకాష్ రావు, బ్రహ్మయ్య, సంజీవ రావు తదితరులున్నారు.

# బీజేపీ లో చేరిన ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

**సూర్య,రాయికల్**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివాసిల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్థానిక ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కురిసెంగ వేణు రాయికల్ పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా,వారికీ పార్టీ సభ్యత్వం అందించి,కండువా కప్పి ఆహ్వానించారు.అలాగే బి.ఆర్.ఎస్ నాయకులు తోట మహేందర్ కూడా బిజెపి సభ్యత్వం తీసుకుని పార్టీ లో చేరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి సీనియర్ నాయకులు మచ్చ నారాయణ ప్రధాన కార్యదర్శిలు కూనారపు భూమేష్, బన్న సంజీవ్,మండల కడార్ల శ్రీనివాస్,అల్లే నరసయ్య, సామర్ల సతీష్, బోడుగం శ్రీకాంత్ రెడ్డి,శ్రీ గద్దె సుమన్,వాసం నరసయ్య,సింగు నరేష్, సుండి గీకర్ రాము,తోపారపు ఆశాలు,కైరం సుదర్శన్,రామకృష్ణ, వాసం రాము,పల్లికొండ భీమ లింగం,అందే శంకర్, పరంకుసం వెంకటాద్రి,ఐటీ సెల్ కన్వీనర్ కటుకం కిషోర్,బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, పదాధికారులు పాల్గొన్నారు

# మైసూర్ వేదికపై దుమ్ము లేపిన గంగాధర్ నాయక్

**సూర్య,రాయికల్**



కర్ణాటక రాష్ట్రం మైసూరులో రంగాయన కళాక్షేత్రంలో జరిగిన. బహు రూపీ నేషనల్ థియేటర్ ఫెస్టివల్ లో గంగాధర నాయక్ బంజారా పాట నృత్యంతో అందరినీ ఆకట్టుకున్నాడు.తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ వేషాదరణ కలిగిన లంబాడ నృత్యాన్ని పది మంది బంజారా కళాకారునిలు, ఐదుగురు ఇన్స్ట్రుమెంట్ ప్లేయర్లతో రేండ్ల కళింగ శేఖర్ బాధ్యులుగా అక్కడి ప్రజలను మన బంజర నృత్యంతో అలరించారు.ప్రత్యేక వేషధారణతో తెలంగాణ సాంప్రదాయమైన బంజర నృత్యాన్ని ప్రదర్శించడం పట్ల ఆహుతులు ప్రశంసించారు. ప్రదర్శన అనంతరం సాంస్కృతిక సంచాలకురాలు గీత చేతుల మీదుగా మెమెంటో బహుకరణ ప్రశంస పత్రాన్ని అందుకున్నట్లు గంగాధర్ నాయక్ తెలిపారు.

# తపస్ రాష్ట్ర అకాడమి కన్వీనర్ మహేశ్వర శర్మ నియామకం

**సూర్య,రాయికల్**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అకాడమి కన్వీనర్ గా రాయికల్ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కు చెందిన ఉపా ధ్యాయుడు చెరుకు మహేశ్వర శర్మ నియమితులయ్యారు. హైదారాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర సమావేశంలో ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు.గతంలో తపస్ మండల శాఖ అధ్యక్షుడు గా,జగిత్యాల జిల్లాకార్యదర్శిగా,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఆయన వ్యవహరించారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి వొడ్నాల రాజశేఖర్, టి.పెంటయ్యలకు మహేశ్వర శర్మ కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వర శర్మ నియామకంపై జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన్ పల్లి ప్రసాద్ రావు, కొక్కుల రాజేష్,మండల శాఖ అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్,తపస్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన పంచాయతీ పాలకవర్గం సభ్యులకు ఘన సన్మానం

**సూర్య కోనరావుపేట**




కోనరావుపేట మండలం ధర్మారం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు .సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ,ఉప సర్పంచ్ వెలిశాల ,వార్డ్ సభ్యులను శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మన్మయ సంఘం అధ్యక్షుడు వెలిశాల వెంకటస్వామి, సభ్యులు వెలిశాల వెంకట్రాజం,తిరుపతి, రవీందర్,స్థంభంపెల్లి స్వామి,వెలిశాల కిష్టస్వామి, వెంకన్న, తిరుపతి, రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# అటవీ రేంజ్ పరిధి లో వన్యప్రాణుల గణన

**సూర్య,రాయికల్**



రాయికల్ అటవీశాఖ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు వన్యప్రాణుల గణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అటవీశాఖ అధికారి టి. భూమేష్ తెలిపారు. అటవీ ప్రాంతాల్లో శాఖాహార, మాంసాహార వన్యప్రాణుల కాళ్ల అడుగుల గుర్తులు,మలం,చెట్లపై గీతల ఆధారంగా జంతువులను గుర్తించి,ప్రత్యేక యాప్?లో వివరాలు నమోదు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అధికారులు, సిబ్బంది,వాలంటీర్లకు టీ షర్టు,టోపీలు పంపిణీ చేశారు.

# చికిత్స పొందుతూ యువకుని మృతి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ కు చెందిన తోట రమేష్ (21) ఆర్థికంగా సరిగా లేక ఆర్థిక పరిస్థితుల గురించి తరచుగా తనకు తానే మనసులో బాధపడుతూ, తన జీవితం మీద విరక్తి చెంది ఈ నెల13 రోజున పురుగుల మందు సేవించి ఆత్మహ త్యాయత్నం చేశాడు. అతనిని హాస్పిటల్లో చేర్చగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్టు మృతుని అన్న తోట నవీన్ ఫిర్యాదు మేరకు ఎస్ ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తుంగురి సుచిత్ర తెలియజేశారు. ఐదో తరగతి కి సంబంధించి మైనార్టీలకు 60 సీట్లను , మైనారిటీతరులకు (ఓసి., బిసి,, ఎస్సి, ఎస్టి) 20 సీట్లు, 6,7, 8తరగతి లో కూడా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మైనారిటీ విద్యార్థులకు 30 సీట్లు, అలాగే మైనారిటీతరులకు 10 సీట్లు (ఓ.సి, బి. సి.,, ఎస్. సి,, ఎస్టి) ఉన్నాయని అర్హులైన విద్యార్థినిలు కళాశాల పాఠశాల అడ్మిషన్ డెస్క్ లో సంప్రదించాలి దరఖాస్తు ఆధార్ కార్డు, కుల ఆదాయదృవీకరణ పత్రాలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, జనన ధ్రువీకరణ పత్రము మొబైల్ నెంబర్ తో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

# కిష్టరావుపేట లో 'అరైవ్-ఎలైవ్' కార్యక్రమం

**సూర్య వెల్గటూర్**

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అరైవ్-ఎలైవ్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎసచవతీతీచ ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్-ఎలైవ్'కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిస్పీ రఘు చందర్,సిఐ రాం నర్సింహారెడ్డి సూచనల మేరకు 'అరైవ్-ఎలైవ్ 'కార్యక్రమం సోమవారం కిష్టరావుపేట లో నిర్వహించినట్లు ఎసచవతీతీచ ఉదయ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు రోడ్డు భద్రత, నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని,ఎల్మేట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపడం, వేగా పరిమితి పాటించడం,సీట్ బెల్ట్ వినియోగం, మొబైల్ ఫోన్ వాడడం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు ఎసచవతీతీచ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వెంకటేష్, పుదారి రమేష్,దుంపేట సత్యం,ఎట్టం నర్సయ్య, కల్లు నారాయణ,భోగే శ్రీనివాస్, పిట్టల నాని, కంచెట్టి రాజేందర్, పిట్టల శ్రీనివాస్, పాదం సాయి,చెట్టుపల్లి గంగాధర్, కొత్తపల్లి లచయ్య ,వనపర్తి శ్రీనివాస్ ,మొకేనపల్లి సత్తయ్య,కీకల ఆదిత్య,ఇసనవేని నగేష్,తాళ్లపల్లి, సత్తయ్య,భోగే ప్రేమసాగర్, ప్రజలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల మార్పుతో...
# పాత వారి స్థానాలు గల్లంతు

### - కోల్పోయిన స్థానాల కోసం పాత కాపుల అలకలు - మొదలైన బుజ్జగింపుల పర్వం

**సూర్య, హుజురాబాద్.**

మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు ఎంతో మంది అభ్యర్థుల తలరాతలు మార్చింది. రిజర్వేషన్లు ఖరారు కాకముందు పాత కౌన్సిలర్లు తమ వార్డుల్లో జోరుగా ముందస్తు ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్లలో చాలామంది ప్రజల మద్దతుతో తిరిగి విజయం సాధించే అవకాశాలు ఉన్నవారు రిజర్వేషన్ల మార్పుతో తమ స్థానాలు కోల్పోవలసి వచ్చింది. తమ స్థానాలు గల్లంతు కావడంతో ఇతర స్థానాలకు వెళ్లాలంటే అక్కడ గతంలో పోటీ చేసి విజయం సాధించిన వారిని కాదని అధిష్టానం తమకు టిక్కెట్లు ఇస్తారో లేదో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వేషన్ల మార్పు మూలంగా స్థానాలు కోల్పోయిన వారు ఇతరుల వార్డులను తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మేము గెలిచి అభ్యర్థులము మాకు టికెట్ ఇవ్వక పోతే ఎలా అంటూ అధిష్టానం వద్ద డిమాండ్



చేస్తున్నారు. తమ స్థానాలను వేరే వారికి అప్పగించడానికి అక్కడ పోటీ చేసేవారు సుముఖంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొంతమంది స్థానాల మార్పిడికి ఒప్పుకున్న వారికి ఇతర పదవులు ఇస్తామని అధిష్టానం నచ్చజెప్పడంతో ఊ రుకుంటున్నారు. స్థానాలు కోల్పోయిన వారిలో కొందరు తమకు వేరే వార్డులో స్థానాలు కేటాయించకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని అంటున్నారు. కానీ అధిష్టానం మాత్రం అందుకు అంగీకరించడం లేదు. స్థానాల మార్పుపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వద్ద పాత కౌన్సిలర్లు చర్చలు చేస్తున్నారు. సోమవారం కారు గుర్తు టికెట్లపై ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చర్చలు జరిపారు. మన పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా గత పాలకవర్గంలో ఉన్న కౌన్సిలర్లు చేసిన అభివృద్ధి వల్ల తిరిగి హుజురాబాద్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరే అవకాశం వెయ్యి శాతం ఉందగా టికెట్ల కేటాయింపు గురించి గొడవలు పడితే నష్టం వాటిల్లుతుందని హార్డ్ కోర్ బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైతం టికెట్లు రాకుండా నష్టపోయిన మాజీ కౌన్సిలర్లకు నచ్చ చెప్తున్నారు. ఏది ఏమైనా బీఆర్ఎస్‌లో తిరిగి గెలిచే అవకాశం ఉన్న పలువురు మాజీ కౌన్సిలర్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల పెద్ద దెబ్బ తగిలిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

**- గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

అధికారం లోకి వచ్చి రెండేళ్లు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపా




లిటీల అభివృద్ధికి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్‌లో మున్సిపాలిటీ బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వాలు మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. గడచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేదని అన్నారు. నేడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. రాబోయే హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఎంపి బండి సంజయ్ సహకారంతో కేంద్ర నిధులతో హుజురాబాద్ పట్టణ రూపు రేఖలను మార్చే బాధ్యత బిజెపి తీసుకుంటుందని అన్నారు. మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను నమ్మవద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ ఎర్రం మహేష్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి, నాయకులు రావుల వేణు, శశిధర్, ముత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**- ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని, వారు ఆర్థికంగా బలపడ



డానికి స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823 రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బిపిఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని, ప్రతి పేదవాడికి కడుపు నిండా సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని, త్వరలోనే హుజురాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతామని, పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు, పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత పాల్గొన్నారు.

## వేములవాడలో శిక్షణ తరగతులకు తరలిన నూతన సర్పంచులు

**సూర్య,ఇల్లంతకుంట**

నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు వేములవాడలో నిర్వహించగా




మండలంలోని 33 గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు పంచాయతీ రాజ్, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. సర్పంచ్‌లు కొమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, రంగు సునీత, కమటం లావణ్య, బెంద్రం శంకరమ్మ, గొరవేణి శ్రీవాణి, గన్నేరపు వసంత, సింగిరెడ్డి అర్చన, రడం లక్ష్మి,పోతారాజు చంటి, చంద్రారెడ్డి, కనుకరాజు, చొప్పరి భూమయ్య,నాయిని నవీన్ కుమార్,మామిడి రాజు, నేరెళ్ల విజయ్, జుట్టు శేఖర్, నవీన్, అరకాల నవీన్, బాస్కర్ రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## అడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు

**సూర్య, జమ్మికుంట**

అడితిదారుల సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావును సోమవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీ



వంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి అడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవ సారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్దన్ రెడ్డి, రాకం రమేష్, కదారి రవి, ఎగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలి...

**- కలెక్టర్‌కు వినతి**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ పేర్క రిబ్బ సంతోష్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాత్రి సమయంలో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోరారు.

## ప్రజావాణిలో అనంతగిరి గ్రామస్థుల పిర్యాదు

**సూర్య, ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో కాళేశ్వరం 10వ ప్యాకేజిలో అన్నపూర్ణ జలాశయం నిర్మించగా అనంతగిరి ముంపు గ్రామానికి చెందినవారికి తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామ



శివారులో ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటుచేసింది.అట్టి స్థలంలో అదే గ్రామానికి చెందిన వారు హద్దులు దున్నీ పంటలు వేసినట్లు ప్రజావాణిలో కలెక్టర్ గరిమా అగ్రవాల్‌కు అనంతగిరికి చెందిన పలువురు సోమవారం పిర్యాదు చేశారు.అంకుసాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ కేటాయించిన ప్లాట్లను అనుకోని వున్న రైతులు దున్ని పంట పొలాలు వేసుకున్న విషయాన్ని సిరిసిల్ల ఆర్డీఓ స్పందించి తంగళ్ళపెల్లి తహసీల్దార్‌ను పిలిచి విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.వీరిలో సుంకపాక శ్రీనివాస్, సిరిసిల్ల తిరుపతి, ఎండి షరీఫ్, మీసం శ్రీనివాస్, పేర్క మధు, ఒగ్గు బాలింగం ఉన్నారు.

## ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

**- డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన కొత్తపల్లి గ్రామస్తులు**

**సూర్య, గంభీరావుపేట**



తమ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యార్థం సిరిసిల్ల నుండి కొత్తపల్లి మీదుగా శ్రీగాద వెళ్లే ఆర్టీసీ బస్సును ఉదయం సాయంత్రం నడపాలని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు కు సోమవారం గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే బస్సును మీ గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య రిటైర్డ్ హెచఎవతీచం నాగేశ్వర శర్మ గ్రామస్తులు జీల స్వామి పొన్నమేని రవీందర్ నాగపురి చెర్ల శ్రీనివాస్ గౌడ్ ఎలుక మల్లేశం బీనవేని శ్రవణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య, గన్నేరువరం**



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో RBI VIDS (వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ) సంస్థ వారు గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం బ్యాంకు సేవలు, ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల క్లెయిమ్ చేయకుండా ఉన్న పొదుపు ఖాతాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన PMSBY, PMJJBY, APYలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎవరు కూడా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మోసాలకు గురి కావద్దని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్ కి కాల్ చేయాలని, నకిలీ లింకులు, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు గురించి అవగాహన కల్పించారు మరియు విడ్స్ సంస్థ యొక్క క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ,, వార్డు మెంబర్లు, చుక్కల్ల లక్ష్మయ్య కొరివి నాగమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ హన్మండ్ల యాదగిరి, గ్రామ ప్రజలు, పంచాయతీ సెక్రటరీ, హదీ× గునుకుల కొండాపూర్ బ్రాంచ్ మేనేజర్ వంశీధర్,విడ్స్ కౌన్సిలర్లు వినయ్, సురేందర్, నితిన్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**సూర్య సిరిసిల్ల టౌన్**

బిజెపి,బీఆర్ఎస్‌లకు అవకాశం ఇచ్చిన సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ప్రజలు ఈసారి జరిగే ఎన్నికల్లో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీత శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో ఆశావాహుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,సీనియర్ నాయకుడు గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారనీ గుర్తు చేశారు.వేములవాడ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిచించాలన్నారు.గతంలో బీఆర్ఎస్, బిజెపిలకు అవకాశం ఇచ్చారనీ వారు చేసింది ఏమి లేదన్నారు.ఈసారి అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ పై జెండా ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం కార్మిక ధార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను విస్మరించిందన్నారు. నేతన్నలకు సుమారు కేటీఆర్ 300 కోట్లు బకాయిలు పెట్టారనీ, వాటన్నింటినీ రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించిందని అన్నారు.ఇందిరమ్మ చీరల ఆర్డర్ ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించిందని, అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగానిలచి మున్సిపాలిటీని గెలిపించే బాధ్యత ప్రజలపై ఉందని విజ్ఞప్తి చేశారు.

# చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయండి

**- తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి**

**- ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్**



**సూర్య కోరుట్ల రూరల్**

విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్ సమావేశాల్లో టెట్ పై చట్ట సవరణ చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన జగిత్యాల జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5వ తేదీన ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంయుక్త ఉద్యమ కార్యాచరణ సమితి ఏ.ఐ.జాక్టో ఆధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయుల పాలిట అశనిపాతంలా మారిన టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్య ధోరణితో ఈ తీర్పు వచ్చిందని, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51 శాతం ఫిట్మెంట్‌తో పి.ఆర్సి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు మేరకు, కేంద్ర ఉత్తర్వులకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్, రద్దు చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు 90 శాతం జి.పి.ఎఫ్ ఏరియర్స్ ముప్పై వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. జి.పి.ఎఫ్ వడ్డీ రేటు నిర్ణయించి పెండింగ్ లో ఉన్న జి.పి.ఎఫ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని, హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీర్ణంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా మండల నాయకులు బండి శ్రీనివాస్, తిరుపతి చారి, అఖిల్ అహ్మద్, సాయి కుమార్, రత్నం, సురేష్ రమేష్, మహేష్, కృష్ణ, గంగాధర్, రాజశేఖర్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయం

**- బిజెపి రాష్ట్ర నాయకులు**

**- నూతన వొరవడిలో సరస్వతీ శిశు మందిరాలు**

**సూర్య కోరుట్ల రూరల్**



విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్, దివ్య, గోనె సురేందర్, మేఘనలు, సరస్వతీ శిశుమందిర్‌లో రెండు అదనపు తరగతి గదుల కోసం సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు లుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరు నిమిషకవి నవీన్ దివ్య, గోనె సురేందర్ మేఘనలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిమిషకవి నవీన్ -దివ్య, గోనె సురేందర్ - మేఘనలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేనిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జీ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్, స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

**సూర్య గంగాధర**




చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం సూచనల మేరకు పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరిశెట్టి సంపత్ తెలిపారు. గంగాధర మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ఈనెల 19 నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు అల్పాహారం అందజేయడానికి 8 వేల విలువైన సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్పాహారం కోసం అవసరమైన సరుకులు అందజేసినట్లు. ఎమ్మెల్యే సహకారంతో విద్యార్థులకు అవసరమైన అల్పాహారం కోసం సహకారం అందజేస్తామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద సోమవారం తెలిపారు.జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తు https//: telanganams.cgg.gov.in వెబ్ సైట్ నందు నమోదు చేయాలని , ఏప్రిల్ 9 నుంచి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు.ప్రతి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆయా ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఓసి విద్యార్థులు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ దివ్యాంగులు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలని, ఇతర వివరములకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## నీరుకుల్ల సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్‌గా పొన్నం చంద్రయ్య గౌడ్

**సూర్య- సుల్తానాబాద్**



మండలం లోని నీరుకుల్లా వెగురుపల్లి గ్రామాల పరిధిలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయం వద్ద జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్‌గా నీరుకుల్లా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్‌ను నియమిస్తూ సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియామక పత్రాన్ని అందజేశారు. జాతర కమిటీ సభ్యులుగా నేరెళ్ల రాజయ్య, అడ్డగుంట శ్రీనివాస్, కోమల ప్రశాంత్, సిరిసిల్ల కళావతిలు నియామకమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా నియామకమైన పోన్నం చంద్రయ్య గౌడ్,సభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు వైభవంగా నిర్వహిస్తామని, జాతరలో పాల్గొనే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చైర్మన్ పోన్నం చంద్రయ్య గౌడ్ తెలిపారు.

## 183 క్వార్టర్‌లు ఖాళీ... తీసుకున్నవి 20 క్వార్టర్‌లు

**- ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 58 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 23 మంది ఉద్యోగులు హాజరై, 20 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ జీఎం/ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వడ్లకొండ.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి చందుపట్ల.మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది నల్లవెల్లి.మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2లో ఎస్.ఈని పరామర్శించిన ఐఎన్టీయూసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో ఎస్.ఈగా పని చేస్తున్నటువంటి కన్నా కిషన్ కుమార్ ను ఐఎన్టీయూసి నాయకులు సోమవారం పరామర్శించారు. ఇయన తల్లి గర్రెపల్లి మాజీ సర్పంచ్ కన్న ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఐఎన్టీయూసి నాయకులు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, నాయకులు కొట్టే రామచందర్, సానమల్ల లింగయ్య, చిప్ప రమేష్, మాదిరెడ్డి రాజు పరామర్శించారు.



# మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**- కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య, జమ్మికుంట**



రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డీఎంసీ శ్రీవాణిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలన్నీ సభ్యులందరూ సమిష్టిగా ఉండి రెగ్యులర్గా సమావేశాన్ని నిర్వహిస్తూ, పట్టణంలో జరుగుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జమ్మికుంట పట్టణంలో ప్రత్యేకంగా జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, హరిత హారం అనేక కార్యక్రమాల్లో మహిళ యొక్క పాత్ర చాలా కీలకమైందన్నారు. మహిళలు అందరూ జమ్మికుంట పట్టణం యొక్క అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. సహకారం లేనిది ఏ కార్యక్రమం అది సక్సెస్ కాదని, 691 సంఘాలకు సుమారుగా 7287 మంది దాదాపు 80% సభ్యులు మున్సిపాలిటీలో సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో గాని అవార్డులు వచ్చాయంటే కేవలం మహిళా సంఘాల సభ్యుల యొక్క సహకారం వల్లనే అన్నారు జమ్మికుంట పట్టణం రాష్ట్ర స్థాయిలో, జాతీయ సేవా ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దాలంటే అది కేవలం మెప్మాలోని మహిళ సంఘాల సభ్యులతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి, స్వర్రేఖ, లావణ్య, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు ఆర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గద్దెలు కూల్చడం కాదు- కాంగ్రెస్‌కు గోరీలు కడతాం

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

**సూర్య, సిరిసిల్ల టౌన్**




తెలంగాణలో బీఆర్ఎస్ గద్దెలు కావాలా మా పల్లెల్లో,పట్టణాల్లో మా గద్దెలను మేమే నిర్మించుకున్నాం మా రంగులు మేమే వేసుకున్నామని సబ్బండ వర్గాలు ఏకమై ఏర్పాటు చేసుకున్న బీఆర్ఎస్ జండాలను పీకేస్తామంటే ఊరుకునే వారు ఎవరూ లేరని,మతిభ్రమించి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆరోపించారు. తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీని ప్రజలంతా ఏకమై గ్రామ గ్రామాన జండా గద్దెలను నిర్మించుకున్నారని అలాంటి గద్దెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల్చాలని కుట్ర చేస్తున్నట్లు అన్నారు. గద్దెలను కూలిస్తే కాంగ్రెస్‌కు గోరీలు కడతామని,రేవంత్ రెడ్డి ఒక బ్రోకర్‌గా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడని ఎద్దేవ చేశాడు.ఆంధ్ర కాంట్రాక్టర్ల దగ్గర లాలూచీ పడి వాళ్ళు ఇచ్చే బిచ్చంతో వాళ్ల పాదాలు కడుగుతున్నాడని తోట ఆగయ్య ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఏంటో వాళ్ళ ఆవేదన ఏంటో వాళ్ళ భావోద్వేగం ఏంటో రేవంత్ రెడ్డికి తెలియదని ఎందుకంటే తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి పాత్ర లేదన్నారు.బీఆర్ఎస్ గద్దెలను కూల్చుతామని, బీఆర్ఎస్‌ని 100 మీటర్ల లోతులో పాతి పెట్టండని గతంలో మాట్లాడిన నాయకులు ఇప్పుడు కనుమరుగైపోయారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నామని వారు తెలిపారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామా రావు,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,బొల్లి రామ్మోహన్,పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,కమలాకర్ రెడ్డి,దారం లక్ష్మీనారాయణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఉద్యమాలకు సిద్ధం కావాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**




కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఐక్య ఉద్యమాలకు ప్రజలందరూ సిద్ధం కావాలని సిరిసిల్లలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు.ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభావితం ప్రతిఘటిస్తూ సిఐటియు రైతు సంఘ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్ల కొత్త బస్టాండ్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన,ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ లో తన మంద బలంతో కార్మిక వర్గానికి, రైతులకు, వ్యవసాయ కూలీలకు,పేద ప్రజలకు వ్యతిరేకంగా చట్టాలను చేసి ముప్పేట దాడి చేస్తుందని మండిపడ్డారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని,వ్యవసాయ కార్మికులకు సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి విబి జీరాంజి పేరుతో స్కీముగా మార్చి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని,రైతులకు సంబంధించి కార్పొరేట్లకు అనుకూలంగా రైతులకు నష్టం చేసే విధంగా జాతీయ విత్తన బిల్లును తీసుకురావడం జరిగిందని,విద్యుత్ సవరణ చట్టం,ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణతో పేద ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలు చేపడుతామని ఈ ఐక్య ఉద్యమాలలో జిల్లాలోని కార్మిక వర్గం,రైతాంగం, వ్యవసాయ కూలీలు,పేద ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల సిఐటియు జిల్లా నాయకులు గీస బిక్షపతి,ఎలిగేటి రాజశేఖర్,కోల శ్రీనివాస్,బూర శ్రీనివాస్,వర్కొలు మల్లయ్య, రాజెల్లయ్య,ప్రభాకర్,సత్యం,రవి,రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి నుండి ఇసుక తరలింపు....

**- పనులు అడ్డుకున్న కొండపాక గ్రామస్థులు**

**సూర్య, వీణవంక**





వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు నది ఇసుక క్వారీ పనులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా తరలిస్తున్నారని కొండపాక గ్రామస్థులు ఇసుక తరలింపు పనులు అడ్డుకున్నారు. వివరాల మేరకు పోతిరెడ్డిపల్లి మానేరు నది నుంచి ప్రభుత్వ అనుమతితో గత రెండు సంవత్సరాలుగా ఇసుక తరలిస్తున్నారు కాని పోతిరెడ్డిపల్లి శివారు పరిధి నుంచి ఇసుక తీయాల్సి ఉండగా పరిధి దాటి కొండపాక పరిధిలోకి వచ్చి ఇష్టానుసారంగా ఇసుక తోడుతున్నారని సోమవారం కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామితో పాటు గ్రామస్థులు వచ్చి ఇసుక తరలింపును అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోతిరెడ్డిపల్లి పరిధి కాకుండా కొండపాక పరిధిలోకి రావడమే గాక, ఇష్టానుసారంగా లోతు ఎక్కువగా తీస్తున్నారని, దీంతో బావులు, పైపులు ధ్వంసం అవుతున్నాయని క్వారీ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. సంబంధిత అధికారులు వచ్చి అనుమతి ఇచ్చిన హద్దులు చూపించే వరకు ఇసుక రవాణా ఆపాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆరచవతీతీచ రవి సంబంధిత అధికారులు వచ్చి హద్దులు చూపే వరకు పనులు ఆపాలని వారికి చెప్పారు. దీంతో ఇసుక రవాణా పనులు నిలిచిపోయాయి.

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం

**- సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన ములుగు జిల్లా బుస్సాపూర్ గ్రామానికి చెందిన భాను (5) బాలుడు భక్తుల రద్దీ మధ్య తప్పిపోయాడు.బాలుడిని గమనించిన భక్తులు వెంటనే ఆలయ అధికారులకు సమాచారం అందించి, ఆలయ ఈవో ఎల్. రమాదేవికి అప్పగించారు. సుమారు రెండు గంటల పాటు బాలుడిని ఈవో పర్యవేక్షణలో ఉంచి, అతని వివరాలు సేకరించారు. అనంతరం పోలీసుల సహకారంతో బాలుడి తండ్రిని గుర్తించి, సురక్షితంగా అప్పగించారు.తమ కుమారుడిని సురక్షితంగా అప్పగించినందుకు బాలుడి తల్లిదండ్రులు ఆలయ ఈవో ఎల్ రమాదేవికి, ఆలయ సిబ్బందికి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో చిన్న పిల్లలను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లల చేతిలో తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఉన్న కాగితం లేదా ఐడీ ఉండేలా చూసుకోవాలని అధికారులు, పోలీసులు సూచించారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఆన్ లైన్లో దరఖాస్తులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని ఘన్ముకుల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతితో పాటు 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఘన్ముకుల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉదయం 6వ తరగతి వారికి, మధ్యాహ్నం మిగిలిన తరగతుల వారికి ఉంటుందని తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు సంబంధించి ఆదర్శ పాఠశాల ఘన్ముకులలోనే పరీక్ష కేంద్రం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ఘన్ముకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ని సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ ఎన్నిక హర్షణీయం

**- మాజీ మేయర్, బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు**

**సూర్య, కరీంనగర్**



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా శ్రీ నితిన్ నబిన్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని మాజీ మేయర్, బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు తెలిపారు.సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రయాణం ప్రారంభించి, వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా బీజేపీలో ప్రతి కార్యకర్తకు ఎదగడానికి అవకాశం ఉందని నిరూపితమైందన్నారు. యువకులకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బీజేపీ అని మరోసారి స్పష్టమైందని పేర్కొన్నారు. నితిన్ నబిన్ నాయకత్వంలో బీజేపీ రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా ఘన విజయాలు సాధించి, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు మరింత బలంగా తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఆధ్వర్యంలో వ్యాస రచన, డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు.అరైవ్ అలైవ్ అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుందని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరం అని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూకలమర్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బూర సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్ తదితరులు ఉన్నారు.

# పంథా మార్చిన ఇసుక మాఫియా - అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు సిజ్

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో సోమవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు, మూడు బొలెరో వాహనాలను సిజ్ చేసి, అక్రమ ఇసుక రవాణాను పాల్పడిన తొమ్మిది మంది వ్యక్తులను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ ఖాదర్, రాజ్ మహ్మద్, షేక్ సల్మాన్, షేర్ అలీ, షేక్ చాంద్ అను వారు తమ బొలెరో వాహనాలలో మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి అట్టి ఇసుకను దుబారా కు వినియోగించే విధంగా సన్నగా చెరిగి రవాణా చేసేప్పుడు అనుమానం రాకుండా సంచులలో నింపి వేరే ప్రాంతాలలో ఎక్కువ ధరకు అమ్మేందుకు వెళ్లుచుండగా రూరల్ పోలీసులు చెర్లబుత్కూర్ గ్రామం వద్ద పట్టుకున్నారు. నగునూరు గ్రామానికి చెందిన కుంచం రఘు, కిసాన్ నగర్ కు చెందిన పందుగ అనిల్ అనువారు అక్రమంగా తమ ట్రాక్టర్లలో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా తీగలగుట్టపల్లి లోని రైల్వే గేటు వద్ద రూరల్ పోలీసులు పట్టుకున్నారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన కాశీపాక మహేష్, కాశీపాక శివ కుమార్ అనువారు తమ ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా బొమ్మకల్ లోని గుంటూరు పల్లి స్టేజి వద్ద రూరల్ పోలీసులు పట్టుకున్నారు , మొత్తంగా మూడు బొలెరో వాహనాలు, మూడు ట్రాక్టర్లు సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టు కి పంపనైనది మరియు ఇట్టి నిందితులు తొమ్మిది మందిని కరీంనగర్ రూరల్ ఏం.ఆర్.ఓ ముందు హాజరు పరచి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున పూచీకత్తుపై బైండోవర్ చేయడమైనది. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా ను పాల్పడితే కఠినా చర్యలు తీసుకుంటామని అని రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ఓసీపీ-3లో రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచాలి

**-ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం- 2 ఏరియా ఓసీపీ-3లో కృషిభవన్ లో సోమవారం జరిగిన సమావేశంలో ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి. వెంకటయ్య మాట్లాడుతు రక్షణతో కూడిన ఉత్పత్తిని తీయాలని కోరారు. సంస్థలో రక్షణతో పని చేస్తు ఉత్పత్తిని సాధిస్తున్నా అధికారులకు, యూనియన్ నాయకులకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞ చేయించిన అనంతరంఏ పని చేసిన దానికి సంబంధించిన రక్షణ పరికరాలు వాడినట్లైతే ప్రమాదాలు జరుగవన్నారు. గనిలోకి వెళ్ళేటప్పుడు టోపి, లైట్, బూట్లు, డ్రెస్సింగ్ కర్ర, ఫస్ట్ ఎయిడ్ కిట్ మొ. వి, అలాగే బైక్ మీదవెలుతున్నప్పుడు హేల్మెట్, కారులో సీట్ బెల్ట్ ధరించడం వల్ల భద్రతా చేకూరుతుందన్నారు. ఇంట్లో నుండి డ్యూటీకి వెళ్ళె ముందు తీరా టైం అయ్యాక వెళ్ళడం కన్నా ఓ పావుగంటా ముందే ఇంట్లో నుండిబయలుదేరడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయన్నారు. భద్రతా పాటిస్తూ విధులు నిర్వహించడం వల్ల వ్యక్తి శ్రేయస్సుకు, కుటుంబ సంక్షేమానికి, సంస్థ ఎదుగుదలకు దోహాదం చేస్తుందన్నారు, రక్షణ మదిలో,పనిలో, గనిలో అని గుర్తు చేశారు. రోజువారి బొగ్గును రక్షణతో అధిక ఉత్పత్తిని తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం వెంకటయ్యతో పాటు ఓసీపీ-3 గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మోటపలుకుల మహేందర్ , ఎస్ ఓ టు జీఎం మాలోతు రాముడు,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ , ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్ , సంక్షేమ అధికారి అబ్దుల్ అజీజ్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తారుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాలు లో అత్యంత కోలాహలంగా జరిగింది. దశాబ్దాల క్రితం విడిపోయిన మిత్రులంతా ఒకే చోట చేరడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఎదుగుదలలో గురువుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. గురువులు సైతం తమ శిష్యులు ఉన్నత స్థానాల్లో ఉండటం పట్ల గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను, అల్లరి పనులను నెమరువేసుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ విద్యార్థులుగా మారి ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులు తమ వృత్తి, ప్రవృత్తి గురించి ఒకరితో ఒకరు పంచుకున్నారు. చివరగా అందరూ కలిసి సామూహిక భోజనాలు చేసి,గ్రూప్ ఫోటోలు దిగి వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నార్ల వెంకన్న, హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఉపాధ్యాయులు సాదుల మొండయ్య, ఉషారాణి, శ్యాంసుందర్, సదాశివరెడ్డి, ఈర్ల సమ్మయ్య, కిరన్ కుమార్, రమేష్, శ్రీధర్, గౌసొద్దీన్, సతీష్, రవీందర్ రెడ్డి పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు బిల్ల మంగ, లడే శ్రీలత,దోబిల మాధవి,కళ్యాణి, నాంపల్లి రఘు మోహన్, కానిగంటి అంజయ్య, మహేందర్, శ్రీనివాస్, బండ మొండయ్య, కానిగంటి రమేష్, అంజయ్య, కుమార్, తిరుపతి, అశోక్, సురేష్, రాజు, వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-మహా మండపం పనులను పరిశీలన**

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత,పురోగతిపై అధికారులతో చర్చించారు. నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ను అడిగి తెలుసుకున్నారు.



## సమ్మక్క-సారలమ్మ ఎఫెక్ట్..

**- భీమన్న ఆలయంకు పోటెత్తిన భక్తులు**

**సూర్య, వేములవాడ:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 72,700గా నమోదైంది. అదే సమయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కోడె మొక్కుల సంఖ్య 8,432గా ఉంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ టెంట్లు, చలువ పందిళ్లు, త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక డ్యూటీలను కేటాయించారు. అధిక సంఖ్యలో కోడె మొక్కులు చెల్లించేందుకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా, కోడె కట్టే ప్రదేశంలో స్వయంగా ఉండి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

## గడువులోగా గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చుల వివరాలు అందించండి

**-ఎంపీడీఓ బద్రి శైలజారాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు- 2025 నందు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు అందరూ కూడా విధిగా ఎన్నికల ఖర్చుల వివరాలు తేదీ 23.01.2026 లోగా సమర్పించవలని ఎంపీడీఓ బద్రి శైలజారాణి కోరారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5000 జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు రూ. 2.5 లక్షల వరకు, వార్డు సభ్యులు రూ. 50 వేల వరకు,అలాగే ఐదు వేల కంటే తక్కువ జనాభా కలిగిన సర్పంచ్ అభ్యర్థులు రూ. 1.5 లక్షల వరకు,వార్డు సభ్యులు రూ. 30 వేల వరకు ఖర్చు చేయుటకు అవకాశం కలదు. నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ముగిసే వరకు ఖర్చుల వివరములు తెలియజేయాల్సి ఉండలి. ఒకవేళ ఎవరైనా ఖర్చుల వివరములు సమర్పించరో వారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారు. కాబట్టి అందరూ విధిగా ఎన్నికల ఖర్చులు వివరములను అందించుటకు కోరనైనది. ఎవరికైనా ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే రామగిరి సహాయ ఎన్నికల ఖర్చుల అధికారిని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమాపివి రావు, ఎంపీఓ ఇట్టవేన మౌనిక, పంచాయతీరాజ్ ఏ.ఈ వరలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జూలపల్లి**

మండలంలోని పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ప్రకటన ఈ నెల 17న విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ వూటూరి సరిత తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి చేరవచ్చని పేర్కొన్నారు. అప్లికేషన్ ప్రక్రియ జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమకు సమీపంలోని మీ-సేవ కేంద్రం ద్వారా లేదాhttps://tgms.telan-gana.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు విద్యార్థి ఫోటో,ఆధార్ కార్డు, సంతకం అవసరమని వెల్లడించారు. దరఖాస్తు రుసుము ఓసీ విద్యార్థులకు రూ. 200, వికలాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇడబ్ల్యూ.ఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఏప్రిల్ 9న విడుదల చేయనున్నట్లు, పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందని, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ప్రవేశ పరీక్షను సంబంధిత మండలంలోని మోడల్ స్కూల్లోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రత్యేకతలు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ, క్రీడా వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచిత పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, విద్యార్థులకు ఉచిత యూనిఫార్ములు, ఆరవ నుంచి పదవ తరగతి వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తామని వెల్లడించారు. వివరాలకు తెలంగాణ మోడల్ స్కూల్ పెద్దాపూర్ ప్రిన్సిపాల్, 94408 65922 ను సంప్రదించాలని సూచించారు.

## మహిళ అదృశ్యం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన నాంతబాద్ దేవి బాయ్ (55) అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై అనిల్ కుమార్ సోమవారం తెలి పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం దేవిబాయ్ ఈనెల 16న ఇంట్లో నుండి ఎస్బిఐ బ్యాంకుకు వెళ్తానని వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భర్త బాబు బ్యాంకులో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల ఇండ్లలో ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్మికుంట రోడ్ లోని కుమ్మరివాడ మూల మలుపు వద్ద ఇసుక ట్రాక్టర్ ను వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లి గ్రామానికి చెందిన సింగరవేణి కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కుమార్ ను 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

